

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

8 పేజీలు | బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com



జోగుకు జన నీరాజనం..!

- నియోజకవర్గంలో రూ.5200కోట్లతో అభివృద్ధి
- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- ఐదోసారి విజయ ఢంకా మోగించేందుకు సన్నద్ధం
- చేసిన అభివృద్ధి గట్టెక్కిస్తుందని ధీమా

8లో...



విజయం దిశగా అడుగులు..!

- బోథ్ నియోజకవర్గంలో స్పీడ్ మీదున్న కారు
- ప్రచారంలో దూసుకుపోతున్న అనిల్‌జాదవ్
- కలిసిరానున్న సానుభూతి..సంక్షేమ పథకాలు

5లో...



అగ్రనేతల ఆగమనం..!

- ఉమ్మడి జిల్లాలో పదిరోజుల పాటు పర్యటన
- నేడు రేవంత్..రేపు సీఎం కేసీఆర్..19న ప్రియాంక
- 26న నిర్మల్‌కు ప్రధాని మోడీ..అదే రోజున మళ్లీ సీఎం
- అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ సందడి

అసెంబ్లీ ఎన్నికల వేళ ఉమ్మడి జిల్లాలో రాజకీయ సందడి నెలకొననుంది. ఇప్పటికే జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ఆయా పార్టీల అధ్యక్షులు.. నేటి నుంచి పది రోజుల పాటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించనున్నారు. బీఆర్‌ఎస్ తరపున సీఎం కేసీఆర్ ప్రచారానికి రానుండగా.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రధాని మోదీ..ప్రియాంక గాంధీ పర్యటించనున్నట్లు ఆయా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ కూడా వెల్లడైనట్లు తెలుస్తోంది. కాగా గురువారం ఆదిలాబాద్ జిల్లా బోథ్, నిర్మల్ జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. శుక్రవారం ఆదిలాబాద్, బోథ్‌లకు ముఖ్యమంత్రి కేసీఆర్ రావడం గమనార్హం. ఇలా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తరపున ఆయా పార్టీల అగ్ర నాయకులు ప్రచారం నిర్వహిస్తుండటంతో ఉమ్మడి జిల్లాలో రాజకీయ సందడి కనిపించనుంది. ఈ నెల 15వ తేదీ నుంచి 26వరకు ఉమ్మడి జిల్లాలోని పలు చోట్ల ఆయా అగ్రనేతల సభలు నిర్వహించనున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల క్రతువు రణరంగాన్ని తలపిస్తోంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఇప్పటికే పల్లెలు, పట్టణాల్లో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకరినొకరు విమర్శనస్త్రాలు సంధించుకుంటూ ఎన్నికల ప్రక్రియను రసవత్తరంగా మార్చుతున్నారు. ఇప్పటికే అభ్యర్థుల ప్రచారం తారాస్థాయికి చేరడంతో పార్టీల గెలుపోటములపై ప్రజల్లోనూ ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. తాజాగా అధికారంలోకి రావడమే ధ్యేయంగా ప్రధాన పార్టీలన్ని ఎవరికి వారు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఇందులో భాగంగా పార్టీల తరపున ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఆయా పార్టీల అగ్రనేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో

మిగతా..2లో...

యువత ఓట్లే కీలకం..!

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్లు కావస్తోంది. తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆశించారు. కాని ఉద్యోగాల భర్తీ లేదు. నోటిఫికేషన్‌లు లేవు. నోటిఫికేషన్‌లు వేసినా కోర్టు కేసుల కారణంగా రద్దు కావడం, పేపర్ లీకేజీల వల్ల రాష్ట్రంలో నిరుద్యోగ యువత నిరాశగా ఉంది. ఈ తరుణంలో జరుగుతున్న ఎన్నికలు అధికార పార్టీ అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపుతాయా అనేది ఇపుడు చర్చనీయాంశంగా మారింది.



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో యువ ఓటర్ల సంఖ్య అధికంగానే ఉంది. మొత్తం ఓటర్లు 4,53,538 మంది ఉన్నారు. ఇందులో 18 నుండి 29 సంవత్సరాల వయస్సు కలిగిన ఓటర్లు 1,23,106 మంది ఉన్నారు. అంటే మొత్తం ఓటర్లలో 26 శాతానికి పైగా యువ ఓటర్లున్నారు. వీరి ఓట్లే అభ్యర్థులకు కీలకం కానున్నాయి. ఇందులో ఓటు హక్కు నమోదు చేసుకొని మొదటిసారిగా ఓట్లు వేసే వారు 17,944 మంది ఉన్నారు. ఈ ఓటర్లు ప్రస్తుతం విద్యాభ్యాసం కొనసాగిస్తున్నవారు. 20 నుండి 29 మధ్య వయస్సు కలిగిన ఓటర్లు 1,05,162 మంది ఉండగా,

మిగతా..2లో...

ఎమ్మెల్యే కోనప్పకు చుక్కెదురు

రోడ్డు నిర్మించకుండా ఎందుకొచ్చావని గ్రామస్తుల నిలదీత

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు సోమవారం నిరసన సెగ తగిలింది. ఐదేళ్ల క్రితం ఓట్ల కోసం వెళ్లి మళ్లీ ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు నిలదీశారు. దీంతో చేసేదేమీ లేక ఎమ్మెల్యే వెనుదిరిగి వచ్చారు. మంచిర్యాల జిల్లా భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామ పంచాయతీ సిర్పూరు నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. ఈ పంచాయతీ పరిధిలో 1400 పైచిలుకు ఓట్లుండగా, ఈ గ్రామానికి ఇటు దహెగాం మండల కేంద్రం నుండి, అటు భీమిని మండల కేంద్రం నుండి కాని సరైన రోడ్డు సౌకర్యం లేదు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోనప్ప మంగళవారం ఆ గ్రామానికి ప్రచారం నిమిత్తం వెళ్లారు. గ్రామంలోని ఒక వాడలో ప్రచారం



చేస్తుండగానే స్థానికులు సమస్యల గురించి అడిగారు. వారికి సర్ది చెప్పిన ఎమ్మెల్యే గ్రామంలోనే మరో వాడకు వెళ్లగా, అక్కడ కూడా ఇదే నిరసన ఎదురైంది. దీంతో నిగ్రహం కోల్పోయిన ఎమ్మెల్యే దురుసుగా మాట్లాడడంతో గ్రామస్తులంతా ఏకమయ్యారు. మా ఓట్లు అవసరం లేనప్పుడు ఎందుకు వచ్చావంటూ నిలదీశారు. భీమిని ఎస్ఐ ప్రశాంత్ జోక్యం చేసుకొని గ్రామస్తులకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుండగానే

మిగతా..2లో...

అగ్రనేతల ఆగమనం..!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించేందుకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న బీఆర్ఎస్ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 16 నుంచి రెండో విడతకు పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ప్రచార సభల్లో పాల్గొన్న సీఎం తాజాగా రెండో విడతలోనూ మిగిలిన నాలుగింటిలో పర్యటించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నెల 16న ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్న ఆయన ఇదే నెల 24న మంచిర్యాల, 26న ఖానాపూర్‌లో పర్యటించేందుకు షెడ్యూల్ ఖరారైంది. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదిలాబాద్, బెల్లంపల్లిలో జరిగిన విజయభేరీ సభల్లో పాల్గొన్నారు. రెండో విడతలో నేడు బోథ్, నిర్మల్‌లోనూ పర్యటించనున్నారు.

19న ప్రియాంక..నిర్మల్‌కు మోదీ..!

ఉమ్మడి జిల్లాలో జరగనున్న ఎన్నికల సభల్లో పాల్గొనేందుకు జాతీయ పార్టీల అగ్రనాయకులు రానున్నారు. ఈ నెల 19వ తేదీన ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నిర్వహించనున్న విజయభేరీ సభలో ఆ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ పాల్గొననున్నారు. ఇదే నెల 26వ తేదీన నిర్మల్‌కు ప్రధాని మోదీ హాజరుకానున్నట్లు తెలిసింది. అక్కడి అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు సమాచారం. మరోపక్క ఇదే రోజున నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిన తరపున నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనడం ఆసక్తికరంగా మారింది. ఇలా ఉమ్మడి జిల్లాలో అగ్రనేతల సందడి నెలకొనడంతో రాజకీయ పర్వం మరింత రసకందాయంగా మారుతోంది. తాజాగా అగ్రనేతల రాకతో అభ్యర్థుల విజయావకాశాలపై ప్రభావం పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందులో ఎవరు గట్టెక్కుతారు..ఎవరు ఓటమి పొందుతారోననే చర్చ తారాస్థాయికి చేరుకోవడం ఆసక్తికరంగా మారుతోంది.

ఎమ్మెల్యే కోనప్పకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

కోనేరు కోనప్ప తన వాహనం ఎక్కి వెళ్లిపోయారు.

రోడ్డు లేక ఆర్టీసీ బస్సు రద్దు

చిన్నగుడిపేట గ్రామస్తులు రోడ్డు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. మంచిర్యాల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు బెల్లంపల్లి నుండి వయా భీమిని మీదుగా చిన్నగుడిపేట వరకు నడిచేది. రోడ్డు సరిగా లేకపోవడంతో ఈ బస్సు రద్దయింది. ప్రస్తుతం ఈ గ్రామస్తులు కాగజ్‌నగర్‌కు రావాలంటే రూ.300 ఖర్చు అవుతోంది. ముఖ్యంగా వడాల గ్రామం నుండి చిన్నగుడిపేట వరకు రోడ్డు పూర్తిగా చెడిపోయింది. ఐదేళ్ల క్రితం ఓట్ల కోసం వచ్చినప్పుడు రోడ్డు వేయిస్తానని చెప్పిన ఎమ్మెల్యే కోనప్ప, గెలిచిన నాటి నుండి ఈ రోజు వరకు తమ గ్రామానికి రాలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-మందమర్రి

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఓ ఇల్లు దగ్ధమైన ఘటన పాలచెట్టు ప్రాంతంలో చోటు చేసుకుంది. గండికోట రవి-స్వప్న కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. పిల్లలను పాఠశాలకు పంపి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడానికి మంగళవారం ఉదయం ఇంటికి తాళం వేసుకుని బయటకు వెళ్లారు. 2గంటలు తర్వాత ఇంటికి నిప్పంటుకుందని స్థానికుల నుండి ఫోన్ రావడంతో ఇంటికి చేరుకున్నారు. పక్కనే ఉన్న ట్యాంకులోని నీటితో మంటలు ఆర్పినప్పటికీ అప్పటికే బట్టలతో సహా నిత్యావసర సరుకులు పూర్తిగా కాలిపోవడంతో కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు నల్లాల ఓదెలు, పైడిమల్ల నర్సింగ్, పాషా ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని ఓదార్చి ఖర్చుల నిమిత్తం రూ.10వేల నగదు అందజేశారు. ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జె రవీందర్, పట్టణ ఇంచార్జి బత్తుల శ్రీనివాస్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, బడికల సంపత్ బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.20వేల నగదు అందజేశారు. ఇంటి నిర్మాణానికి సామాగ్రి అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితుడు రవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు

నవతెలంగాణ-కోటపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జైపూర్ ఎసిపి మోహన్ అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రజలెవరూ భయాందోళనలకు గురి కావద్దని, ఓటు హక్కును సక్రమమైన రీతిలో ఉపయోగించుకోవాలని అన్నారు. పోలింగ్ రోజున సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎవరైన ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఓటు హక్కు నిజమైన ఆయుధమని, సక్రమమైన ప్రభుత్వాన్ని ఎన్నుకొని తమ భవిష్యత్తును బాగు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, పట్టణ సిఐ వాసుదేవరావు, కోటపల్లి ఎస్సై సురేష్, నీల్వాయి ఎస్సై సుబ్బారావు, భీమారం ఎస్సై రాజవర్ధన్ పాల్గొన్నారు.



మహిళలకు అండగా సఖీ కేంద్రం



నవతెలంగాణ - సిర్పూర్(టి)

మహిళలకు ఏ సమయంలోనైనా ఎలాంటి రక్షణ కావాలన్నా సఖీ కేంద్రానికి సమాచారం అందిస్తే పరిష్కారం లభిస్తుందని లీగల్ కౌన్సిలర్ సామిల్ల రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని టోంకిని, పారిగాం, లక్ష్మీపూర్ గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసినట్టు, మహిళల రక్షణే దేశ రక్షణ లక్ష్యంతో ఈ సఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. బాలికలు, మహిళలు, వృద్ధులకు ఆపదలో సలహాలు, సూచనలతో పాటు మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టడం సఖీ కేంద్రం లక్ష్యమన్నారు. ఈ సంస్థను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు వీటిపై అవగాహన కల్పించడానికి అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని, దీన్ని బాలికలు, మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్యశీల, కల్పన, వినయ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూటకపు ఎన్నికలను బహిష్కరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని మంగి ఇంద్రవెల్లి మావోయిస్టు ఏరియా కమిటీ కార్యదర్శి వర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో సోయం బాపురావు, పాయల్ శంకర్ లాంటి నాయకులు ఆదివాసుల హక్కులను కాలరాసి బ్రాహ్మణీయ ఫాసిస్టు ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, అటువంటి నాయకులను నిలదీయాలని పేర్కొన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టాలని, అదే సందర్భంలో జీవో నెంబర్ 3 రద్దు, గిరిజన యూనివర్సిటీ మంజూరు, పెసా చట్టం అమలు తీరు లాంటి వాటిపై మిగతా పార్టీలను ప్రశ్నించాలన్నారు. ప్రజాస్వామిక తెలంగాణను సాధించుకునే క్రమంలో నయా ఉదారవాద విధానాలను తిప్పికొట్టాలని పేర్కొన్నారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కుమురం భీమ్ స్ఫూర్తితో సాయిధ పోరాటానికి ఆదివాసులు సిద్ధం కావాలని కోరారు.

యువత ఓట్లే కీలకం..!

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో ఉద్యోగాన్వేషణలో ఉన్న వారి సంఖ్య అధికంగా ఉంటుంది. వీరు పలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ ఉంటారు. ఇక 30 నుండి 39 మధ్య వయస్సు కలిగిన వారు 1,21,690 మంది ఉండగా, ఇందులో సగం మంది ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న వారే ఉంటారు. కొంత మంది కుటుంబ పోషణ కోసం ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తున్నా, నోటిఫికేషన్‌లు జారీ అయ్యాక ఆ ఉద్యోగాలు వదిలేసి పరీక్షలకు ప్రిపేర్ అవుతూ పరీక్షలకు హాజరవుతారు. ఈ లెక్కన చూస్తే 18 నుండి 39 మధ్య వయస్సు కలిగిన ఓటర్లు 2,44,796 మంది ఉన్నారు. అంటే మొత్తం ఓటర్లలో వీరే 50 శాతానికి పైగా ఉన్నారు.

జిల్లాలో 50 వేలకు పైగా నిరుద్యోగులు

కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లాలో ప్రస్తుతం 50 వేలకు పైగానే నిరుద్యోగులు ఉంటారని అంచనా. పోటీ పరీక్షలకు అభ్యర్థుల వయస్సు అర్హతను పదేళ్లకు పెంచి 44 చేశారు. ప్రస్తుతం 40 ఏళ్లు దాటిన వారు కూడా ఇప్పటికీ పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 15వేల మంది పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్నారు. 2012 నుండి గ్రూప్-1 పరీక్షల నోటిఫికేషన్ వేయలేదు. ప్రస్తుతం వేసినా మొదటి సారి పేపర్ లీకేజీ కారణంగా, రెండో సారి సాంకేతిక కారణంగా పరీక్ష రద్దు చేశారు. గ్రూప్-2 నోటిఫికేషన్ 2016 తర్వాత ఇప్పటి వరకు వేయలేదు. జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ నోటిఫికేషన్‌లైతే అసలే లేవు. 25 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సులో పదేళ్ల క్రితం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారి వయస్సు నేడు 40 సంవత్సరాలకు చేరుకుంది. వారికి ఇప్పటి వరకు ఉద్యోగాలు లేవు. వీరు ఇప్పటికీ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూనే ఉన్నారు. వీరి ఓట్లన్నీ రాబోయే ఎన్నికలలో కీలకంగానే మారబోతున్నాయి. మారుమూల గ్రామాలకు ప్రభుత్వ పథకాలు చేరాయని, ఆ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయనే ధీమాతో అధికారపార్టీ అభ్యర్థులు ఉన్నారు. కాని ఇదే సమయంలో యువత నిరుద్యోగ అంశాన్ని కూడా ప్రతిపక్షాలు తెరపైకి తీసుకువస్తుండడంతో దీని ప్రభావం ఏ మేరకు పడుతుందనేది చూడాలి.

జిల్లాలో వయస్సుల వారీగా ఓటర్ల వివరాలు

వయస్సు	సిర్పూరు	ఆసిఫాబాద్	మొత్తం
18-19	8,318	9,626	17,944
20-29	47,205	57,957	1,05,162
30-39	57,550	64,140	1,21,690
40-49	45,321	40,479	85,800
50-59	34,061	28,198	62,259
60-69	20,897	16,401	37,298
70-79	10,083	7,471	17,554
80 పైన	3,439	2,392	5,831
మొత్తం	2,26,874	2,26,664	4,53,538

ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ-నిర్మల్

మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నవ భారత నిర్మత నెహ్రూ సేవలను, అభివృద్ధి పనులను ప్రధానోపాధ్యాయులు పద్మ కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గజపల్లి నర్సయ్య, లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, కుమార్, పోతన్న, వహీద్, రాజేశ్వరీ, దీవెన, విద్యార్థులు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటేసి వెడ్మ బొజ్జు పటేల్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-కడెం

హస్తం గుర్తుకు ఓటేసి ఖానాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్‌ను గెలిపించాలని కాంగ్రెస్ మండల నాయకులు కుమ్మరి రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను గురించి ప్రజలకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి వెడ్మ బొజ్జు పటేల్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లంల మల్లేష్ యాదవ్, బొలిశెట్టి సత్తన్న, శేట్‌పెల్లి నారాయణ, రేంకల శీను, కొప్పుల రమేష్, జక్కుల సతీష్, పెంబట్ల శ్రీధర్, దావనపెల్లి భూమేశ్వర్, అల్లంల పవన్ పాల్గొన్నారు.

బాసర ఆలయ హుండీ ఆదాయం రూ.42 లక్షలు



నవతెలంగాణ-బాసర

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను మంగళవారం ఆలయంలోని ఒక వంద యాభై రూపాయల అక్షరాభ్యాస మండపంలో ఆలయ ఈఓ విజయరామారావు ఆలయ సిబ్బంది పోలీసుల సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూ.42 లక్షల 62 వేల 883 రాగ, మిశ్రమ బంగారం 76 గ్రాములు, మిశ్రమ వెండి ఒక కిలో 780 గ్రాములు, విదేశీ కరెన్సీ 76 డాలర్లు వచ్చాయని ఈ ఆదాయం ఆలయానికి 42 రోజులలో సమకూరిందని ఈఓ విజయరామారావు తెలిపారు. వాగ్దేవి సొసైటీ సభ్యులు, కామారెడ్డికి చెందిన రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి

నవతెలంగాణ-లక్ష్మణచాంద



ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన వడ్యాల, తిర్పెల్లి గ్రామాల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తూ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఫిర్యాదు చేయాలనుకున్న సీవిజిల్ అప్లికేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. సీవిజిల్ అప్లికేషన్ గురించి ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు



అల్లోల సురేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ముస్లిం మైనార్టీలు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జీ అల్లోల సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన దాదాపు 200 మంది ముస్లిం, మైనార్టీ సభ్యులు మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొంతమంది కులం, మతం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని అన్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, కారు గుర్తుకే ఓటు వేసి మరోసారి బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముస్లిం మైనారిటీ వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సేవలు మర్చిపోలేనివని అన్నారు. ప్రతీ సంవత్సరం రంజాన్ పండక్కి తోఫా, షాదీముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, నాయకులు శాతం గంగారాం, జహీర్, కల్లెడ భూమన్న, బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు హజరుద్దీన్, దశరథ్, సుదర్శన్, ముస్లిం మైనార్టీ సంఘ నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కడెం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని ఐకేపీ కార్యాలయం వద్ద దస్తురాబాద్, కడెం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కొత్త మెనూను సవరించాలని అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహారం పనికి అదనం వేతనం ఇవ్వాలని బడ్జెట్ కేటాయించాలని అన్నారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఒకే కలర్‌తో కూడిన కాటన్ బట్టలు యూనిఫామ్‌గా ఇవ్వాని పేర్కొన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాదబీమా ఐదు లక్షలు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ రిటైర్‌మెంట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో పోరాటాల సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ మండల అధ్యక్షురాలు లత, కౌసల్య, భూమవ్వ, దస్తురాబాద్ మండల అధ్యక్షురాలు శంకరమ్మ, కార్యదర్శి లింగవ్వ, రజిత పాల్గొన్నారు.

ప్రతి ఓటరుకు స్లిప్పులు అందేలా చూడాలి

- రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్



నవతెలంగాణ-నిర్మల్

ప్రతి ఓటరుకు స్లిప్పు అందేలా చూడాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని, మూడు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒకే చోట ఉన్నట్లైతే అక్కడ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఓటరు స్లిప్పులు బీఎల్ఓల ద్వారా త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో డీపీఆర్వో తిరుమల, ఈడీఎం నదిమ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-బాసర

మండల పరిధిలోని కిర్గుల్(బి) గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు మంగళవారం మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మణరావు, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ ఎన్.రామారావు ఆధ్వర్యంలో ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వీరికి నాయకులు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు ప్రజలకు రైతులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని వారు పేర్కొన్నారు. ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో విఠల్‌రెడ్డిని గెలిపించుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడా పాఠశాల విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-ఉట్నూర్

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఉట్నూర్‌లోని గిరిజన బాలుర క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని గిరిజన జిల్లా క్రీడల అధికారి పార్థసారథి తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి ఖోఖో పోటీలు గత నెలలో జరుగగా ఆ పోటీల్లో ఈ క్రీడా పాఠశాల క్రీడాకారులు నవీన్, నిఖిల్ కుమార్, శంకర్, యాదవ్ రావ్, సురేందర్, ఉదయ్ కుమార్ పాల్గొని ప్రతిభ చాటరన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో ప్రతిభ చాటి పాఠశాల, ఊరు, తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టులని సూచించారు. ఈ విద్యార్థుల సన్మానం కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉత్తం, హేమంత్, శేఖర్ ఉన్నారు.

కారు గుర్తుకు ఓటేసి ఆదరించాలి



నవతెలంగాణ-తలమడుగు

కారుగుర్తుకు ఓటేసి ఆదరించాలని బీఆర్ఎస్ నాయకులు ముడుపు కేదారీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు దేవాపూర్, భరంపూర్, ఉండం తదితర గ్రామాలలో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించారు. మరో కొత్త ఆరు పథకాలను బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ పథకాలను కొత్తగా ప్రవేశపెడతామంటూ ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంది నర్సింలు, రమకాంత్, అభిరామ్‌రెడ్డి, నేతుల గంగన్న, ఆసం రవి, అబ్దుల్లా, సిలార్, జావిద్, మురళి, సాయికిరణ్, మల్లేష్, ఆనంద్, దీపక్, తిరుపతిరావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేసి వృథా చేయొద్దు

- ఎమ్మెల్యే జోగు రామన్న



నవతెలంగాణ-బేల

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేసి వృధా చేయొద్దని, పల్లెలను ప్రగతి పథంలో నడుపుతూ అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటేయాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దండారి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని దండారి ఆడుతూ ఉత్సహ పరిచారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల తీరును వివరిస్తూ ఎమ్మెల్యే ప్రచారంలో దూసుకెళ్లారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ తనదైన శైలిలో ప్రచారాన్ని చేపట్టారు. మండలంలోని ఖడ్కి, సొన్‌ఖాస్, సదల్‌పూర్, వరూర్, హస్నాపూర్, పోహార్, మశాల(కే), దుబ్బగూడ, హేటి, టాక్లీ, శంషాబాద్, కాప్సి(బి) గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరవైదేండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ పార్టీలు ఆదివాసుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని మండిపడ్డారు. కుమురంభీం, కుమురం సూరు ఆశయాలను కేసీఆర్ పూర్తి చేస్తున్నారన్నారు. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో గ్రామాల్లో ప్రగతి పథంలో నడిచేలా అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో కనీస వసతులు కల్పించలేకపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రస్తుతం తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. బృహత్తర పథకాలతో సామాన్య ప్రజానికానికి అండగా నిలిచిన బీఆర్ఎస్‌పైనే ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌతు మనోహర్, గంబీర్ ఠాక్రే, సతీష్ పవార్, జక్కుల మధుకర్, దేవన్న, కళ్లెం ప్రమోద్‌రెడ్డి, మంగేష్ ఠాక్రే, దేవన్న, బండి సుదర్శన్, భేదొడ్కర్ జితేందర్ పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఊరూర ప్రచారం చేపట్టారు. జామడ, పూసిగూడ గ్రామాల్లో పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో హామీలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పోస్టర్లను గోడకు అతికించారు. తెలంగాణ ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి కెసిఅర్ చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలను వివరించి మూడో సారి బిఅర్ఎస్ పార్టీనీ గెలిపించాలని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సయ్యద్ ఖాసిం, ప్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్, ఫెరోజ్ ఖాన్, సుల్తాన్‌ఖాన్, రాథోడ్ శివాజీ, దయ, శివాజీ ఉన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : ఆదిలాబాద్ మండలంలోని భీంసరి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు కనక రమణ ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే జోగు రామన్నను కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సేవ్వ జగదీష్, బీఆర్ఎస్ నాయకులు, పరమేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా అమెరికా వదిలి ఆదిలాబాద్‌కు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వెనుకబాటుకు గురైన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కంది శ్రీనివాసరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగుపెట్టారని, సేవ చేయాలనే అమెరికాలను వదిలి ఆదిలాబాద్‌కు వచ్చారని ఆయన సతీమణి కంది సాయి మౌనారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తన భర్త, ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ చెయ్యి గుర్తుకే ఓటు వేయాలని, హస్తం పార్టీని గెలిపించాలని క్యాంపెయిన్ నిర్వహించారు. పార్టీ ఆరు గ్యారంటీ హామీలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయం దగ్గరపడిందని, అందరూ అప్రమత్తంగా ఉండి ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యతను తీసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో మార్పు రావాలంటే తన భర్తకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటువేసి భారీ మెజార్టీతో కంది శ్రీనివాసరెడ్డిని గెలిపించాలన్నారు. ఆమె వెంట డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు భరత్ వాగ్మారే, దుర్గం రాజేశ్వర్, ముడుపు నళినీరెడ్డి, సుజాత్ అలీ, కొండూరి రవి, దామోదర్, డేరా కృష్ణారెడ్డి, ముఖీమ్, బొట్టు సురేష్ ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో మా కార్యకర్తలు చేరలేదు



నవతెలంగాణ-సిరికొండ

ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ నుంచి మా కార్యకర్తలు బీజేపీలో చేరారని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓరగంటి పెంటన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఒక ఎంపీ అయి ఉండి, బీజేపీ కార్యకర్తలకే మళ్లీ కండువాలు కప్పి, రెండు వందల మంది చేరారనడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తోందని అన్నారు. బోథ్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ 16న ప్రజా ఆశీర్వాద సభకు రానున్నారని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ తోకల చిన్న రాజన్న, నాయకులు ఇక్బాల్, గొర్ల రాజన్న, రాజు, అక్తర్, స్వామి పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-నార్నూర్

చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డాక్టర్ మనోజ్ కుమార్ సూచించారు. మంగళవారం పూసిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎన్ఆర్హెచ్ఎం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 18 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి వారికీ ఉచిత మందులు పంపిణీ చేశారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్యశిబిరంలో హెల్త్ సూపర్వైజర్ చౌహాన్ చరణ్దాస్, ప్రధానోపాధ్యాయుడు రాంజీ, వైద్య సిబ్బంది వసంత, మాయ, జావీద్ ఉన్నారు.

వార్షిక పరీక్షలకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలి



నవతెలంగాణ-జైనథ్

వచ్చే వార్షిక పరీక్షలకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని డీఈఓ ప్రణీత అన్నారు. మంగళవారం మండలంలోని పిప్పర్వాడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను డీఈఓ ప్రణీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత కొన్ని రోజులుగా ప్రారంభమైన పదో తరగతి ప్రత్యేక తరగతులను పర్యవేక్షించారు. ఆమె సందర్శన సమయంలో ఉపాధ్యాయుడు హిందీ పాఠంలో బోధించడం చూసి మెచ్చుకున్నారు. పిల్లలను హిందీ, ఆంగ్ల పుస్తకాలు చదివించి, సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. సందర్శన సమయంలో ప్రధానోపాధ్యాయులు జి.శశికళ హాజరై ఉన్నారు. పాఠశాల ఆవరణను తనిఖీ చేసి, పాఠశాల సిబ్బందిని అభినందించారు.

మళ్లీ బీఆర్ఎస్నే గెలిపించాలి

నవతెలంగాణ-సిరికొండ

అభివృద్ధిని చూసి మళ్లీ బీఆర్ఎస్ను గెలిపించాలని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లోకండే సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్గూడలో ఖానాపూర్ ఎమ్మెల్యే జాన్సన్ నాయక్ గెలిపించాలని అన్నారు. ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.400లకే సిలిండర్ను అందజేస్తామని అన్నారు. కేసీఆర్తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, విజయ్ కుమార్, వెంకటి పాల్గొన్నారు.

ఘనంగా లహుజీ సాల్వే జయంతి వేడుకలు

నవతెలంగాణ-నార్నూర్



మండలంలోని ఖంపూర్, తాడిహత్నూర్తో పాటు ఆయా గ్రామాల్లో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో లహుజీ సాల్వే 228 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లహుజీ సాల్వే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దళిత హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు జాదవ్ శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ శ్రీనివాస్, మారుతి, న్యానోబా, పాండు, బాబు, తాడిహత్నూర్ గ్రామ పెద్దలు ఉపసర్పంచ్ విష్ణు, యూత్ సభ్యులు శుభం, రాజ్వీర్, శశాంక్, గోపాల్, సందీప్, దేవానంద్, తానాజీ ఉన్నారు.

విజయం దిశగా అడుగులు..!

● బోథ్ నియోజకవర్గంలో స్పీడ్ మీదున్న కారు ● ప్రచారంలో దూసుకుపోతున్న అనిల్జాదవ్ ● కలిసిరానున్న సానుభూతి..సంక్షేమ పథకాలు

బోథ్ నియోజకవర్గంలో కారు స్పీడ్ జోరుమీదుంది. విజయం దిశగా అడుగులు వేస్తోంది. తొలిసారి బీఆర్ఎస్ టికెట్ దక్కించుకున్న అనిల్ జాదవ్ ప్రచారంలో జనం నీరాజనాలు పలుకుతున్నారు. పక్కా విజయమే లక్ష్యంగా దూసుకుపోతున్నారు. ఇది వరకు అసెంబ్లీకి మూడు సార్లు పోటీ చేసినా విజయం సాధించకపోవడంతో ఈ సారి ఆయనకు సానుభూతి పవనాలు వీస్తున్నాయి. ఈ సారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు జనాలు సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆయన పల్లెల్లో ప్రచారానికి జనం తండోపతండాలుగా తరలివచ్చి మద్దతు తెలుపుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ చరిష్మాతో పాటు ఆయనపై ప్రజల్లో ఉన్న సానుభూతి సైతం విజయం దిశగా బాటలు వేస్తుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం నేరడిగొండ జడ్పీటీసీగా ఉన్న ఆయనకు ఇది వరకే నియోజకవర్గ వ్యాప్తంగా అనుచరవర్గం ఉంది. అందులో బీఆర్ఎస్కు బలమైన క్యాడర్ కలిగి ఉండటంతో గెలుపు సులువుగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉండగా అందులో బోథ్ ఒకటి. ఇక్కడ గిరిజనులతో పాటు గిరిజనేతరుల ఓటర్లు సైతం అధికంగా ఉంటారు. ఎస్టీ రిజర్వ్డ్ నియోజకవర్గం కావడంతో ఇక్కడ అనేక ఏండ్ల నుంచి గిరిజనులే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాథోడ్ బాపురావును కాదని..బీఆర్ఎస్ అధిష్టానం నేరడిగొండ జడ్పీటీసీగా ఉన్న అనిల్జాదవ్కు టికెట్ ఇచ్చింది. ప్రజల్లో ఆయనకు ఉన్న పలుకుపడి..గతంలో పోటీ చేసిన సమయంలో గణనీయమైన ఓట్లు సాధించడం వంటి పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న గులాబీ అధిష్టానం బీఆర్ఎస్ టికెట్ను కట్టబెట్టింది. దీంతో ఆయనతో పాటు గులాబీ శ్రేణులు సైతం ఉత్సాహంగా దూసుకుపోతున్నారు. ఇది వరకు 2009లో తొలిసారి కాంగ్రెస్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓటమి పొందిన ఆయన మరోసారి 2014 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ నుంచే పోటీ చేసి ఓటమి చెందారు. 2018లో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి గణనీయమైన ఓట్లు(సుమారు 30వేలకు పైగా) సాధించారు. తాజాగా బీఆర్ఎస్ నుంచి ఎన్నికల బరిలో నిలిచిన ఆయన విజయం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారు.

ప్రచారంలో నీరాజనం..!

బోథ్ నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన అనిల్ జాదవ్ ప్రచారపర్వంలో ముందంజలో ఉన్నారు. నెల రోజుల ముందుగానే టికెట్ దక్కడంతో మరుసటి రోజు నుంచి ప్రచారం ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని చుట్టేస్తున్నారు. ఈయన రాకను తెలుసుకున్న ఆయా గ్రామాల ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. గతంలో మూడుసార్లు పోటీ చేసి ఓడిపోవడంతో పాటు జనంలో ఈ సారి సానుభూతి పెరిగిందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. మరోపక్క సౌమ్యుడిగా..అందరితో సులువుగా కలిసిపోయే మనస్థత్వం కలిగి ఉండటంతో జనాలు సైతం ఆయనకు మద్దతు తెలిపేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు సైతం ఓట్లను గంపగుత్తగా ఓట్లు తెచ్చిపెడుతాయని భావిస్తున్నారు. ముఖ్యంగా బోథ్ నియోజకవర్గంలో పలు సర్వేలు సైతం బీఆర్ఎస్కు అనుకూలంగా ఉన్నాయని ఈ సారి కచ్చితంగా విజయం తమదేనని గులాబీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

కందిపై భగ్గుమన్న సీనియర్ నాయకులు

● కంది వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గండ్రత్ సుజాత, సాజిద్ఖాన్, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి సంజీవ్రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్టౌన్

అమెరికా నుంచి వచ్చిన కంది శ్రీనివాస్రెడ్డి తమపై లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ఖాన్, కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి అల్లూరి సంజీవ్రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సీఆర్ఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల కంది శ్రీనివాస్ రెడ్డి ప్రచారంలో భాగంగా చేసిన వ్యక్తిగత ఆరోపణలు, అనుచిత పదజాలంతో దూషించడంపై అనంతరం కంది తీరుపై ఎలక్షన్ కమీషన్కు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్రెడ్డికి, రిటర్నింగ్ అధికారి స్రవంతికి ఫిర్యాదు చేశారు.

ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడితే ఊరుకోం : గండ్రత్ సుజాత

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఆరోపణలు నిరూపించాలన్నారు. మహిళ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. నువ్వు ఓ మహిళలకు పుట్టలేదా అని ఘాటైన వ్యాఖ్యానించారు. ఇన్సూరెన్స్ కంపెనీ పేరిట ప్రజల దగ్గర రూ.కోట్లను దోచుకొని అమెరికా పారిపోయారని అన్నారు. డొల్ల కంపెనీల పేరుతో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ రూ.కోట్లు దోచుకుని కేసులు నమోదు అయితే ఆదిలాబాద్కు పారిపోయి వచ్చారని మండిపడ్డారు. ఆయనకు సంబంధించిన అక్రమాలన్నింటిని త్వరలో బయటపెడతామని తెలిపారు.

బీజేపీ గెలుపు కోసమే కంది పని చేస్తున్నాడు : మాజీ డీసీసీ సాజిద్ఖాన్

బీజేపీ గెలుపు కోసమే కంది శ్రీనివాస్రెడ్డి పని చేస్తున్నారని సాజిద్ ఖాన్ ఆరోపించారు. తాము కోట్ల రూపాయలు కోల్పోయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీని కాపాడుకున్నామని అన్నారు. అలాంటిది తమపై మూడు నెలల కింద వచ్చిన కంది శ్రీనివాస్ రెడ్డి అసత్యపారోపణలు చేయడం తగదని అన్నారు. కోట్లు ఖర్చుపెట్టి కాంగ్రెస్ పార్టీ టికెట్ను కంది శ్రీనివాస్రెడ్డి కొనుక్కున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లాలోనే కంది నీచపు రాజకీయాలు చేస్తున్నారని, ఇలాంటి నాయకుడిని ఎప్పుడు చూడలేదన్నారు.

నోరు అదుపు పెట్టుకొని మాట్లాడు : సంజీవ్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంది శ్రీనివాస్రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి సంజీవరెడ్డి హెచ్చరించారు. తాము కోట్ల రూపాయలు తీసుకొని పారిపోయారని ప్రచారం చేయడాని ఖండించారు. తమను కొనే స్థోమత, తమ వ్యక్తిత్వాన్ని కొనే స్థోమత ఆదిలాబాద్లో ఎవరికి లేదన్నారు. ఏమాత్రం రాజకీయ అనుభవం లేదని అన్నారు. కేవలం వ్యక్తిగత దూషణలకు దిగుతూ ఓట్లు రాబట్టుకోవాలని నీచమైన కుట్ర పన్నుతున్నాడని అన్నారు. గత 15 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన మహిళగా ప్రజల్లో ఎంతో అభిమానాన్ని పొందడం జరిగిందని అలాంటి ఆమెను ఎన్నికల్లో అమ్ముడుపోయారని అసత్య ఆరోపణలు చేయడం కంది దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని అన్నారు.

డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

కాగజ్‌నగర్ రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రాధాన్యతలను వివరించారు. భారత గ్రంథాలయ పితా మహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ భారతదేశంలో గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి దత్తాత్రేయ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రాజు, అధ్యాపకులు డి.జనార్దన్ విద్యార్థులు పాల్గొన్నారు.



మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తాం

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: Dr PALVAI HARISH BABU, 3-4-20, Kagaznagar

Name of political party: BHARATIYA JANATHA PARTY.

Name of Election: Telangana Stae Legislative Assembly

*Name of Constituency: Sirpur - 01

I Dr PALVAI HARISH BABU, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	JFCM Sirpur	CC No. 400/2018	Pending	Unlawful assembly, Rioting, wrongful restraint
2	JFCM Sirpur	CC No. 412/2018	Pending	Disobedience order and public nuisance
3	JFCM Sirpur	CC No. 404/2019	Pending	Unlawful Assembly
4	JFCM Sirpur	CC No. 493/2021	Pending	Unlawful assembly, Rioting
5	JFCM Sirpur	CC No. 657/2020	Pending	Likely to Spread infection
6	JFCM Sirpur	CC No. 710/20	Pending	Epidemic Disease and Disaster
7	JFCM Sirpur	CC No. 720/2020	Pending	Unlawful Assembly, wrongful restraint
8	JFCM Sirpur	PRC No. 18/22	Pending	attempt to Murder
9	JFCM Sirpur	PRC No. 26 / 22	Pending	attempt to Murder

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & punishment imposed	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
No	No	No	No

Sd/-
Dr PALVAI HARISH BABU,

● సిర్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప



నవతెలంగాణ-దహెగాం

సిర్పూర్ ప్రజలు ఆశీర్వదించి మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప అన్నారు. మంగళవారం మండలంలోని ఐనం, పెసరుగుంట, బీబ్రా, దేవాజీగూడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం, పేద మధ్యతరగతి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కనీ, వినీ ఎరగని రీతిలో ఎవరు కలలో కూడా ఊహించని పథకాలను కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, బీసీ బంధు, దళితబంధు, ఉచిత విద్యుత్, రైతుబీమా లాంటి పథకాలను ప్రజలకు అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. మరోసారి అధికారంలోకి వస్తామని దీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో పంట చేన్లకు వెళ్లే సగర్ రోడ్లను పూర్తిచేసి రైతులు వ్యవసాయంలో మరింత ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆత్మా చైర్మన్ కొమురాగౌడ్, జడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బండ కృష్ణమూర్తితో పాటు నాయకులు సుదర్శన్‌గౌడ్, కొమురయ్య, సంతోష్, ప్రసాద్‌రాజు, నాయికిని లక్ష్మణ్, సునీల్, జయేందర్ పాల్గొన్నారు.

ప్రజలు మేల్కొని మార్పు తీసుకురావాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నియోజకవర్గ అభివృద్ధికి ఆమడ దూరం ఉందని ప్రజలు మేల్కొని రానున్న ఎన్నికల్లో సరైన నాయకున్ని ఎన్నుకోవాలని బీసీ సంఘం బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సిడం అన్నిగా సూచించారు. కొలాం సంఘం, బీసీ సంఘ నాయకులతో కలిసి గుండి గ్రామానికి వెళ్లే వాగుపై అసంపూర్తిగా ఉన్న వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న గుండి గ్రామం వాగుపై నిర్మించాల్సిన బ్రిడ్జి ప్రారంభించి ఇన్ని సంవత్సరాలు గడిచిన ఇంకా పూర్తిచేయక పోవడం చేతకాని ప్రభుత్వ అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే గుండి బ్రిడ్జి పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలం సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భీంరావు, బీసీ రైతు సంఘం జిల్ల అధ్యక్షులు వైరాగడే మారుతీ పటేల్, కొలం సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆత్రం తిరుపతి, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, కొలం సంఘం నాయకులు రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-జన్నారం

మాజీ దివంగత ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి పురష్కరించుకుని జన్నారం మండలంలో వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. రాఘవేంద్ర లిటిలిన్స్ పాఠశాలలో హిందిలో జిల్లా మొదటి బహుమతి పొందిన విద్యార్థిని ఆఫియా తహ్నాయాత్ అనే విద్యార్థిని పాఠశాల యాజమాన్యం సన్మానించారు. అదే విధంగా కలమడుగు 'వివేకానంద పాఠశాలలో చిన్నారులు ఉపాధ్యాయుల వలే ఒకరోజు పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మోహన్‌రెడ్డి, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు శ్రీనివాస్, కరస్పాండెంట్ సంపత్కుమార్. ఇన్‌ఛార్జి తిరుపతి పాల్గొన్నారు.

11వ వేజ్ బోర్డు ఒప్పందాలపై సానుకూల స్పందన



నవతెలంగాణ-జైపూర్

బొగ్గు గని కార్మికులకు సంబంధించి 11వ ఏజ్ బోర్డు అగ్రిమెంట్ అంశాలపై స్టాండర్డ్ టైస్ కమిటీ సానుకూలంగా స్పందించిందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. మంగళవారం ఢిల్లీలో సమావేశమైన జేబీసీసీఐ స్టాండర్డ్ టైస్ కమిటీ సభ్యుల సమక్షంలో బొగ్గు గని కార్మికుల సంబంధించిన వేజ్ బోర్డు అగ్రిమెంట్లపై సమాలోచన జరిపినట్లు తెలిపారు. 11వ వేజ్ బోర్డ్ అగ్రిమెంట్ మొత్తం అంశాలతో పాటు ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, మెటర్నిటీ లీవ్ లతో సహా అమలుకు సర్క్యులర్ జారీకి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, సీపీఆర్ఎంఎస్ కమిటీ ఏర్పాటు, 9.3.0 పెండెంట్ ఉద్యోగాల అమలుకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కోల్ ఇండియా సింగరేణిలో మిగులు క్వార్టర్ల పై నిర్ణయం తీసుకోవడానికి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి

● ఎన్నికల పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జన్ ఆర్



నవతెలంగాణ-హాజీపూర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జన్ ఆర్ అన్నారు. మంగళవారం ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్, బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి బి. రాహుల్, డీసీపీ సుధీర్ రామ్నాథ్ కేకన్, చెన్నూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములు, ఏసీపీ తిరుపతిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలకు కౌంటింగ్ జరుగుతుందని, ఈ క్రమంలో ఎన్నికల అధికారులకు, కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పని చేయాలని సూచించారు.

ఆధారాలు లేని నగదు పట్టివేత



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపెల్లి వన్‌టౌన్ పరిధిలోని కన్నాల హైవే చౌరస్తా వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అధారాలు లేకుండా తరలిస్తున్న రూ.3.75 లక్షల నగదులు పట్టుకున్నట్టు ఎస్సై బస్సీలాల్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అధిక మొత్తంలో నగదు, మద్యం తరలింపును కట్టడి చేసేందుకే చేయుటకు ముందస్తు చర్యలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీకి చెందిన చెందిన సతీష్ బాబు నుండి రూ. 1,75,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా బెల్లంపల్లి పట్టణం ఇంక్లైన్ బస్తికి చెందిన గొట్టె రాజనర్సు నుండి రూ.2,00,000 సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం ఎఫ్ఎస్‌టీ టీమ్ అధికారి సురేఖకు అప్పగించినట్లు తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు కలిగివున్న లేదా రవాణా చేసిన అట్టి నగదు పట్టుకొని సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



దండేపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలతో పాటు కుందేలపహాడ్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకులు బిశ్వజిత్ దత్త పరిశీలించారు. ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా సరిహద్దులో గల గూడెం, రాయపట్నం వంతెన వద్ద ఏర్పాటుచేసిన తనిఖీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనుమానం ఉన్న వాహనాలపై దృష్టి పెట్టి తనిఖీలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ మల్లేశం, ఎస్సై ప్రసాద్, రెవిన్ ఉన్నారు.

మానవత్వం చాటిన యువకుడు

మందమర్రి: మందమర్రి పట్టణానికి చెందిన ఓ యువకుడు మానవత్వం చాటుకున్నారు. మండలంలోని యాపల్ ప్రాంతంలో మంగళవారం గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలను కాపాడారు. శాంతినగర్‌కి చెందిన తుపాకుల నాగరాజు సీపీఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా ఓ వ్యక్తి గుండెపోటుతో కిందపడిపోయి ఉన్నాడు. అదే సమయంలో నాగరాజు అటు వైపుగా వెళ్తున్నారు. హుటాహుటిన ఆ వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. దీంతో నాగరాజును స్థానికులు పట్టణ ప్రజలు ప్రశంసించారు.

సీఎస్ఐ రైడల్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని సీఎస్ఐ రైడల్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రోజున బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.డేవిడ్ పాల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 1947లో మొదటి ప్రధానిగా ఎన్నిక అయ్యారు. నెహ్రూకు చిన్న పిల్లలు అంటే ఎంతో ఇష్టం అని, అతని జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ రోజున బాలల దినోత్సవం నిర్వహిస్తరని పేర్కొన్నారు. చిన్నారు నృత్యాలు, పాటలతో పాటు, ఫ్యాన్సి డ్రెస్‌లలో ర్యాంపు వాక్ నిర్వహించి అద్భుత ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్బిటర్ ఇన్‌ఛార్జి, పాఠశాల కరస్పాండెంట్ ఎస్.డేవిడ్ పాల్, హాస్టల్ వార్డెన్ సత్యవతి, థామస్ పాల్గొన్నారు.

ఏఐసీసీ ఆర్గనైజేషన్ కన్వీనర్ నియామకం



మందమర్రి : చెన్నూరు నియోజకవర్గ ఏఐసీసీ ఆర్గనైజేషన్ ఎల్‌డీఎం కన్వీనర్‌గా మహమ్మద్ ముజాహిద్‌ని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నియమించింది. దీనికి సంబందించిన ఉత్తర్వులను మంగళవారం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ముజాహిద్ అందుకున్నారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ ఎస్సి, ఎస్టీ విభాగం ఛైర్మెన్ కొప్పుల రాజు, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపీ చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్ వెంకటస్వామి, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎల్‌డీఎం నేషనల్ కోఆర్డినేటర్ హర్షద్ భాయ్ యువ నాయకులు గడ్డం వంశీ, నల్లాల క్రాంతిలకు ధన్యవాదాలు తెలిపారు. తన మీద నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతల్ని సమర్థవంతంగా న్యాయవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

జోగుకు జన నీరాజనం..!

- నియోజకవర్గంలో రూ.5200కోట్లతో అభివృద్ధి
- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- ఐదోసారి విజయ ఢంకా మోగించేందుకు సన్నద్ధం
- చేసిన అభివృద్ధి గట్టెక్కిస్తుందని ధీమా

నాలుగు పర్యాయాలు ఆదిలాబాద్ శాసనసభ్యుడిగా ఎన్నికైన జోగు రామన్న ఐదో సారి ఎన్నికల బరిలో నిలిచారు. ఇప్పటి వరకు ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఒకే వ్యక్తి నాలుగు సార్లు వరుసగా గెలవడం ఒక రికార్డుగా ఉంది. తాజాగా జరగనున్న ఎన్నికల్లోనూ బరిలో నిలిచిన ఆయన ఐదోసారి విజయ ఢంకా మోగించేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ప్రచారపర్వంలో ఉన్న ఆయనకు ఊరూరా జనాలు బ్రహ్మరథం పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం నియోజకవర్గంలో రూ.5200కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. గతంలో రోడ్డు సౌకర్యం లేని అనేక గ్రామాలకు రహదారులు వేసి రాకపోకలు సులభతరం చేశారు. మరోపక్క ఉమ్మడి రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న ఆదిలాబాద్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన చేపట్టిన అభివృద్ధి పనులే ఐదోసారి విజయం సాధించేలా చేస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ శ్రేణులు సైతం ఉత్సాహంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ రామన్నను గెలిపించేందుకు కృషి చేస్తున్నాయి.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ శాసనసభ్యుడిగా నాలుగు సార్లు గెలిచిన జోగు రామన్న ఐదోసారి ఎన్నికల్లో బరిలో నిలిచారు. తొలిసారి 2009లో ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. ఆ సమయంలో జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి రెండోసారి విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి అటవీ, పర్యావరణ, బీసీ శాఖమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లోనూ నాలుగో సారి విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. తాజాగా జరగనున్న ఎన్నికల్లోనూ పోటీ చేసేందుకు బరిలో నిలిచారు. ఈ సారి గెలిస్తే వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ఆయన సొంతమవుతుంది.

నియోజకవర్గంలో పట్టు..బలమైన క్యాడర్

వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో నియోజకవర్గంలో పట్టు సాధించారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో బలమైన క్యాడర్ కలిగి ఉండటం ఆయనకు సానుకూలంగా మారనుంది. అందరితో కలివిడిగా ఉండటంతో పాటు సౌమ్యుడిగా మంచి పేరు సంపాదించారు. ఇటు పార్టీ శ్రేణులతో పాటు అధిష్టానం వద్ద కూడా మంచి పేరు ఉంది. తాజాగా ఎన్నికల బరిలో నిలిచిన జోగు రామన్న పట్ల ప్రజల్లోనూ సానుకూల వైఖరి కనిపిస్తోంది. మరోసారి గెలిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతో పాటు మరింత అభివృద్ధి జరుగుతుందని నమ్ముతున్నారు. దీంతో పల్లె, పట్టణం తేడా లేకుండా జనాలు రామన్నకు నీరాజనం పలుకుతున్నారు.

చేసిన అభివృద్ధే గట్టెక్కిసుందని ధీమా

ఆదిలాబాద్ నియోజకవర్గంలో జోగు రామన్న చేపట్టిన అభివృద్ధి పనులే ఆయన్ను ఎన్నికల్లో గట్టెక్కిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులోని పెన్‌గంగా నదిపై నిర్మించిన చనక-కొర్ట బ్యారేజీతో బేల, జైనథ్, ఆదిలాబాద్, తాంసి, తలమడుగు మండలాల్లోని 50వేల ఎకరాలకు సాగునీరందించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తిచేసిన అధికారులు త్వరలోనే పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోపక్క ఆదిలాబాద్ గ్రామీణం మండలంలోని ఖండాల వంటి మారుమూల ప్రాంతాలకు నీటి వసతి కల్పించడంతో పాటు రోడ్లు నిర్మాణం చేపట్టడంతో అటువైపు అనేక గ్రామాలకు రాకపోకలు సులువుగా మారాయి. ఇలా బేల, జైనథ్ మండలంలోని అనేక మారుమూల పల్లెలకు రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. వీటితో పాటు ఆదిలాబాద్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పట్టణంలో రోడ్లు వెడల్పు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లను అందంగా తయారుచేయించారు. ప్రతి వార్డులో పార్కులు ఏర్పాటుచేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేపట్టడంతో జనం సైతం జోగు రామన్న వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సిద్ధమయ్యారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.



జనం మెచ్చిన నేతకు ఘనస్వాగతం



జనం నచ్చిన నేతకు నీరాజనం

బీఆర్ఎస్ పాలనలో గడపగడపకు సంక్షేమం

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

బీఆర్ఎస్ పాలనలో గడప గడపకు సంక్షేమం అందిందని, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చింతకుంట వాడ, పాత బస్టాండ్, పింజరి గుట్టలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. కాలనీల అభివృద్ధి బాధ్యత నాదని, మీరు భరోసాగా ఉండాలన్నారు. మూడోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. నిర్మల్ మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మోసపూరిత మాటలు నమ్మ వద్దని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ మీడియా కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ మీడియా సెంటర్, కాల్ సెంటర్‌లను మంగళవారం ఎన్నికల పరిశీలకులు రవిరంజన్ కుమార్, విక్రమ్, కే.గోపాలకృష్ణలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సివిజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సువిధ, చెక్‌పోస్ట్ లోకేషన్స్, సర్వేలెన్స్ వెబ్ కాస్టింగ్‌లపై క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీవిజిల్, సువిధలకు సంబంధించి ఆన్‌లైన్ రిపోర్ట్‌ను పరిశీలించారు. అనంతరం మీడియా కేంద్రాన్ని పరిశీలించి, లోకల్ ఛానల్, టెలివిజన్‌లలో ప్రసారమయ్యే కార్యక్రమాలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీపీఆర్వో తిరుమల, కంట్రోల్ రూం, నోడల్ అధికారి సందీప్, సీవిజిల్ నోడల్ అధికారి మోహన్‌సింగ్, కంట్రోల్ రూమ్ సీసీ కెమెరా ఆపరేటర్ ముత్యం, జీపీఎస్ వెహికల్ ఆపరేటర్ నరేశ్, ఎస్ఎస్‌టీ టీమ్ మానిటరింగ్ ఆపరేటర్ నవతేజ, సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా జిల్లా చెక్‌పోస్టుల నిర్వహణ

- ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి
- పిప్పర్‌వాడ టోల్ ప్లాజా చెక్‌పోస్ట్ వద్ద కేంద్ర బలగాలతో ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-జైనథ్

జిల్లాలో ప్రస్తుతం 7 అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులు, మూడు అంతర్ జిల్లా చెక్‌పోస్టులను 24 గంటలు అప్రమత్తతో కేంద్ర బలగాలైన బీఎస్ఎఫ్ బలగాలతో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని పిప్పర్‌వాడ చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోనికి మహారాష్ట్ర గుండా ఎటువంటి అక్రమ మద్యం, గంజాయి లను ప్రభావితం చేసే వస్తువులను రానివ్వకుండా విజయవంతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో సరైన పత్రాలు చూపించకుండా రవాణా చేస్తున్నటువంటి రూ. 1,35,39,300 స్వాధీనం చేసుకున్నట్టు, అలాగే వివిధ కేసుల్లో ఘర్షణలకు కారణమయ్యేటువంటి వ్యక్తులను 796 కేసుల్లో 1292 మంది వ్యక్తులను బైండోవర్ చేసినట్టు వివరించారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 71 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అలాగే రూ.12.08 లక్షల విలువచేసే 1826.9 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ప్రజలందరూ 50 వేల కంటే ఎక్కువ నగదుతో వెళ్లే ముందు సరైన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు త్వరలో జిల్లాకు ఎనిమిది కంపెనీల కేంద్ర బలగాలు రానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ కే.నరేష్ కుమార్, ఎస్సై పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ సేవలు దేశానికి అనివార్యం

- బీఆర్ఎస్ మహారాష్ట్ర కన్వీనర్ శంకరన్న దొండ్గే

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

సీఎం కేసీఆర్ సమర్థవంతమైన నాయకుడని, ఆయన సేవలు దేశానికి ఎంతో అవసరమని మహారాష్ట్ర బీఆర్ఎస్ కన్వీనర్, నాందేడ్ మాజీ ఎమ్మెల్యే శంకరన్న దొండ్గే అన్నారు. మంగళవారం పట్టణంలో పర్యటించిన ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పదేండ్ల కాలంలోనే తెలంగాణ దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు పాలించిన మహారాష్ట్రలో దయనీయ పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కనీస వసతుల కల్పనలో అక్కడి ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. తెలంగాణ వైపు యావత్ దేశం చూస్తోందని అన్నారు. సీఎం కేసీఆర్ వంటి సమర్థవంతమైన నాయకుడి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్, బీజేపీలు విస్మరించాయని పేర్కొన్నారు. అన్నదాతలకు ఇచ్చిన హామీలను ఎక్కడా నెరవేర్చలేదని అన్నారు. మహారాష్ట్రలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కస్తాల ప్రేమల, యూనుస్ అక్బాని, సుకన్య, సలీం పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కొరకే కార్డెన్ సర్చ్

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్(జి) మండలంలోని గొల్లమాడ గ్రామంలో మంగళవారం నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సరియైన అనుమతి పత్రాలు లేని 45 వాహనాలు తనిఖీ చేసి, అందులో కొన్ని వాహనాల యజమానులకు జరిమాన విధించారు. తిరిగి ఆ వాహనాలను వాహనదారులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కొరకే కార్డెన్ సర్చ్ నిర్వహించి, తనిఖీలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. యువకులు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.శ్రీనివాస్, నిర్మల్ రూరల్ సర్కిల్ ఎస్సైలు, చంద్రమోహన్, అరాఫత్ అలీ, కృష్ణసాగర్‌రెడ్డి, రవీందర్, బీఎస్ఎఫ్ సిబ్బంది(12), సివిల్ సిబ్బంది (30) మంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీఆర్ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని టీఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మెన ధర్మయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో మాదిగలు, మాదిగ ఉపకులాలు అన్ని రంగాల్లో సంక్షేమ ఫలాలు పొంది అభివృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవితో పాటు ఎస్సీ సంక్షేమఫలాల్లో కూడా మాదిగలకే ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ఇది పక్కన పెట్టి కొంత మంది స్వలాభం కోసం మాదిగల విశ్వరూప మహాసభ పేరుతో హైదరాబాద్‌లో నిర్వహించిన సభ పూర్తిగా బీజేపీ సభలా ఉందన్నారు. మాదిగల ఉపకులాలు అందరూ కూడా దీనిని గమనించారని తెలిపారు. గతంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిందని, మరోసారి మోసం చేయడానికి ప్రయత్నం చేసిందని ఆరోపించారు. మాదిగలు ఇప్పటికైనా మేల్కొని నిజాన్ని గమనించాలని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ చేసిన సంక్షేమ ఫలాలతో తాము పూర్తిగా ఆ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శనిగారపు మల్లేష్, జిల్లా కార్యదర్శి ఎగురపు నాగేష్, వాంకిడి మండల నాయకులు శనిగారం సురేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కేసు నమోదు చేయడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

బహుజన సమాజ్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీఎస్పీ కార్యకర్తలపై కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని కుమురంభీం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట సతీష్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రవీణ్‌కుమార్‌పై కేసు నమోదు చేయడం బహుజన రాజకీయ అధికారాన్ని సహించలేక మనువాదులు చేస్తున్న కుట్రగా భావిస్తున్నామని, శాంతియుతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులకు ఆటంకం కలిగించి భౌతిక దాడులు చేయడం, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెంటనే జోక్యం చేసుకొని పౌరుల రాజ్యాంగ హక్కులను కాపాడాలని, బీఎస్పీ కార్యకర్తలపై నమోదుచేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి జనార్దన్, నియోజకవర్గం అధ్యక్షుడు తిరుపతి, కార్యదర్శి అఖిల్, మండల అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

బెజ్జూరులో సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-బెజ్జూరు

మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ కుర్సింగ ఓంప్రకాష్ సహకార జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి పర్వ సంజీవ్‌కుమార్, సిబ్బంది వెంకటేశ్వర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, ఏడీసీసీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు పీటీజీ విద్యార్థి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పీటీజీ పాఠశాలలో చదువుతున్న కృష్ణ తేజ బేస్ బాల్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ విద్యార్థిని అభినందించి అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా కృష్ణ తేజ రాష్ట్రస్థాయికి ఎంపికై బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు. విద్యార్థి ఇతర విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచాడని కొనియాడారు. ఎంపికైన విద్యార్థి ఈ నెల 21వ తేదీ నుంచి పంజాబ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలో పాల్గొననున్నట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థికి వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్ బాబు అధ్యాపకులతో కలిసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీటీ సారంగపాణి, జేవపీసుజాత, అధ్యాపకులు సత్యనారాయణ, శ్రీనివాస్, కృష్ణ, ఆనందరావు, కార్తీక్, మాన్కు, నరేష్, చంద్రశేఖర్, మనోహర్, శాలిని, స్వరూప పాల్గొన్నారు.



గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని సవాతి, దాబా, బండకాక, అంతాపూర్, ఎనగొంది, లొద్దిగూడ, చిచ్చుపెల్లి గ్రామాల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి ఇంటింటికి తిరుగుతూ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు వివరిస్తూ మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను ప్రజలు ఆదరించాలన్నారు. భారతదేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మెనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, జడ్పీటీసీ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని అమర్‌గొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బాలలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వజ్రమ్మతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి ఆత్మహత్య

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని కర్జెల్లి గ్రామానికి చెందిన ఎల్కారి తిరుపతి (29) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు వివరాల ప్రకారం.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించగా, అనంతరం కుటుంబీకులు గమనించి హుటాహుటిన సిర్పూర్ సామాజిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న సమయంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. మతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని తండ్రి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

● బెల్లంపల్లి ఏసీపీ సదయ్య



నవతెలంగాణ-కాసిపేట

ప్రజలందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఉత్తర్వుల మేరకు డీసీపీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య ఆధ్వర్యంలో ముత్యంపల్లి నుంచి కాసిపేట వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. 70 మంది మందమర్రి పోలీస్ సర్కిల్ సిబ్బందితో పాటు ఎఫ్ కంపెనీ సీఆర్పీఎఫ్ బలగాలు, ఉమెన్ బెటాలియన్ ఫోర్స్తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, కాసిపేట ఎస్సై గంగారాం, దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-భీమిని

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ మంగళవారం భీమిని మండలంలోని కాంగ్రెస్ నాయకులను కలుసుకోవడానికి ప్రచారం చేసేందుకు వచ్చిన ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంఘర్ష్ రవీందర్రావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు రవీందర్రావు ఇంట్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలుపరచడంతోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కోట్లు కూడా పెట్టుకున్నారు తప్ప ప్రజల అభివృద్ధికి ఎలాంటి సహకారాన్ని అందించలేదని దుర్గం చిన్నయ్య భూకబ్జాలకు పాల్పడుతూ పరాయి స్త్రీలతో అసభ్యకారంగా వ్యవహరిస్తూ ఎమ్మెల్యే పదవికి మాయని మచ్చగా నిలిచాడని అన్నారు. అనంతరం విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వినోద్ మాట్లాడుతూ గెలిచిన తర్వాత భీమిని మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు మంజూరు చేసి అన్ని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పులగం సతీష్, పోతరాజుల సురేష్, గన్నవరం రవీందర్ చారి, దశరథ్ పాల్గొన్నారు.

ఘనంగా యువ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ స్వగృహంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి యువ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్క సుమన్, పెద్దపెల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రాజా రమేష్ పాల్గొని రానున్న ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతి వ్యూహాలపై, సోషల్ మీడియా వినియోగంపై యువకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ సభలో మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన మంత్రి కేటీఆర్ చెన్నూరు పర్యటన విజయవంతం చేయాలి అలాగే 28వ తేదీన 20వేల బైక్లతో నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని యువకులకు తెలిపారు. వివేక్ తనని నమ్ముకున్న నాయకులను, క్యాడర్‌ను మోసం చేసిన దుర్మార్గుడని ఒక జాతీయ పార్టీగా బీజేపీ మెనిఫెస్టో విడుదల చేయకపోవడానికి కారణం వివేక్ చేసిన మోసమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి దగ్గర 100 కోట్లతో సీట్ కొనుక్కొని కుటుంబ సభ్యులతో, సోషల్ మీడియా వేదికగా, సొంత న్యూస్ ఛానల్, పేపర్లతో దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెన్నూరు గడ్డపై ఓటు లేని, ఇల్లు లేని వాడు చెన్నూరు ప్రజలను మళ్లీ మోసం చేయడానికి వస్తున్నాడని అన్నారు.

బీఆర్ఎస్ గ్రామాల అభివృద్ధిని విస్మరించింది

● కాంగ్రెస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు



నవతెలంగాణ-జన్నారం
రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతగూడ, బొమ్మెన, రోటిగూడ, తపాలాపూర్, తిమ్మాపూర్, రాంపూర్, సింగరాయిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు డప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదేళ్లగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో ఎక్కడ తిరిగినా గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజవర్గం అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం బొజ్జు పటేల్ సమక్షంలో పెద్ద ఎత్తున యువకులు, మహిళలు పార్టీలో చేరారు.

లింగ వివక్షను విడనాడాలి



నవతెలంగాణ-తాండూర్
సమాజంలో లింగ వివక్షత వల్ల స్త్రీ పురుష నిష్పత్తిలో తారతమ్యాలు ఏర్పడుతున్నాయని, లింగ వివక్షత విడనాడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత తెలిపారు. మంగళవారం మండలంలోని రాజీవ్‌నగర్, కిష్టంపేట త్రీ అంగన్వాడీ కేంద్రాలలో చిల్డ్రన్స్ డే సెలెబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షతతో స్త్రీ పురుష నిష్పత్తిలో భారీ తేడా వల్ల సమాజంలో ఎనలేని అసమానతలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. స్త్రీ, పురుష నిష్పత్తిలో భారీ తేడాల వల్ల కొన్ని సామాజిక వర్గాల్లో వివాహానికి ఆడపిల్లలు దొరకడం కష్టంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం గర్భస్థ శిశు మరణాలను అరికట్టేందుకు పగడ్బందీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు రద్దు చేసిందన్నారు. పిల్లలను పనిలో కాకుండా బడిలో ఉంచాలని తెలిపారు. బాల కార్మికుల చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ, సుజాత, లీలారాణి, లీలా, ఉమ, శాంత, ఆశ, సావిత్రి పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

నవతెలంగాణ-లక్షెట్టిపేట
పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మొదెల కాంగ్రెస్ నాయకులుఅన్నారు. మంగళవారం లక్షెట్టిపేట 6వ వార్డులో కాంగ్రెస్ పథకాలు, మేనిఫెస్టోపై ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ ప్రేమ్ సాగర్ రావు చేతిగుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్, వార్డు అధ్యక్షులు మూల కిషన్ గౌడ్ పాల్గొన్నారు.

మూగజీవాన్ని కాపాడిన కరెంటు జేఎల్ఎం

నవతెలంగాణ-తాండూర్
మండల కేంద్రంలోని బోయపల్లి బోర్డ్ 33 కేవీ విద్యుత్ టవర్లుకు పావురం కాళ్లకు తీగ చుట్టుకొని 33 కేవీ కరెంట్ తీగకు వేలాడుతుండగా గమనించిన ఒక వ్యక్తి వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు జేఎల్ఎం నరేష్ హుటాహుటిన అక్కడికి వచ్చి విద్యుత్ సరఫరా నిలిపివేసి పావురాన్ని కాపాడాడు. దీంతో అక్కడున్న వారంతా జేఎల్ఎం నరేష్ ను అభినందించారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జన్నారం
ఈ నెల 17న జన్నారం మండల కేంద్రంలో నిర్వహించే కేటీఆర్ సభను కార్యకర్తలు విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పైడిపల్లి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని గ్రామాల నుంచి వేలాదిగా మందిని తరలించి, కేటీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ మాజీ డైరెక్టర్ పైడిపల్లి రవీందర్‌రావు, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ఎంపీపీ మాదాడి సర్వేస, పార్టీ అధ్యక్షులు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారుల దాడులు

నవతెలంగాణ - బెజ్జూరు
కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ పంపు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. సలుగుపెల్లి గ్రామానికి చెందిన లావుడ్య రాజేందర్ స్కూటీపై 10 లీటర్ల నాటుసారాను అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డాడని ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని రాజేందర్‌పై కేసు నమోదు చేశారు. తలాయి గ్రామ శివారులో నాటుసారా స్థావరంపై దాడి చేసి మూడు వేల లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ఆర్.కిషన్, స్వాతి, ఎక్సైజ్ సిబ్బంది కుమార్, మల్లేష్, హుస్సేన్, స్రవంతి పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్ష శిబిరానికి స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్
కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరానికి 26 మంది హాజరు కాగా, 12 మంది ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి బెల్లంపల్లి లయన్స్ క్లబ్ సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నామని, ప్రతి మంగళవారం నిర్వహించే ఈ ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-అనిత తెలిపారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-ఖానాపూర్
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడిమట్ల రమేష్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నడిమట్ల రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరినట్టు తెలిపారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ జెడ్పీటీసీ రాము నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాదు రూరల్
ఆదిలాబాద్ మండలంలోని బంగారిగూడ, పిప్పల్‌ధరి, అంకోలి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 12గంటల నుంచి 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-తాండూర్
బెల్లంపల్లి పట్టణంలో మార్కెట్ సమీపంలోని బంకర్ వద్ద గంజాయి సేవిస్తున్న షేక్ ఖలీల్(26)ను పట్టుకొని ఆయన వద్ద 135 గ్రాముల గంజాయి స్వాధీన పర్చుకున్నట్టు టూటౌన్ ఎస్ఐ బన్సీలాల్ తెలిపారు. నిందితున్ని విచారించగా కొంత కాలంగా బల్లార్ష నుండి తక్కువ ధరకు గంజాయి కొనుక్కోవచ్చి బెల్లంపల్లిలోని యువకులకు ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నట్టు అంగీకరించాడు. తాను కూడా గంజాయి సేవిస్తున్నట్టు తెలిపాడు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ - సిర్పూర్(టి)
సిర్పూర్ గ్రామానికి చెందిన పత్తి శంకర్(57) గుర్తు తెలియని రైలు ఢీ కొని మృతి చెందినట్టు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్ ప్రతిరోజు ఇంటి నుండి రైల్వేస్టేషన్ వరకు వాకింగ్ చేసేవాడు. మంగళవారం దినచర్యలో భాగంగా రైల్వేస్టేషన్‌కు వాకింగ్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో రైలు పట్టాలు దాటుతుండగా బల్లార్షా వైపు వెళ్లే గుర్తు తెలియని రైలు ఢీకొంది. మృతదేహానికి పంచనామా నిర్వహించి భార్య పుష్పలతకు అప్పగించినట్టు సురేష్‌గౌడ్ తెలిపారు.

ఉపాధి పనులు సక్రమంగా చేపట్టాలి

నవతెలంగాణ - సిర్పూర్(టి)
గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధిహామీ చట్టాన్ని ఉపయోగించుకోవాలని ఎంపీడీఓ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం కర్జెపెల్లి, లోనవెల్లి గ్రామాల్లో ఉపాధి హామీ చట్టంలో జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు నిర్వహించాలని, పనులు సక్రమంగా నిర్వహిస్తేనే ప్రభుత్వం నిర్ణయించిన వేతనం అందుతుందన్నారు. ప్రతిరోజు సమయం ప్రకారం నిర్ణయించిన పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

తంగళ్లపల్లిలో బాలల దినోత్సవం

నవతెలంగాణ-తాండూర్
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగళ్లపల్లిలో నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. బాలలంటే నెహ్రూకు ఎంతో ఇష్టమని, నేటి విద్యార్థులే రేపటి పౌరులని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి

నవతెలంగాణ-జన్నారం
విశ్వబ్రాహ్మణులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విశ్వబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షుడు కదారుల నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణుల మండల స్థాయి సమావేశంలో మాట్లాడారు. విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా, కొత్తపెల్లి అశోక్‌చారి, అధికార ప్రతినిధిగా దేవరకొండ నరేష్‌చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బాదంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరసింగోజు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వేమునూరు శేఖర్ పాల్గొన్నారు.

19న జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్,నెట్ బాల్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్
జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 19న నేరడిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అండర్-14, 17 బాలబాలికల జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్, నెట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2010 తర్వాత జన్మించినవారు 14 సంవత్సరాల విభాగంలో, 1.1.2007 తర్వాత జన్మించిన వారు 17 సంవత్సరాల విభాగంలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఎంపిక పోటీలకు ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున క్రీడాకారులు హాజరయ్యేలా వ్యాయామ ఉపాధ్యాయులు చూడాలని ఆయన కోరారు. ఆసక్తి అర్హత కలిగిన క్రీడాకారులు సంబంధిత వయసు ధృవీకరణ పత్రాలతో ఉదయం 11 గంటలకు పోటీల ఆర్గనైజర్ ఎన్.స్వామి, కవితకి రిపోర్ట్ చేయాలని సూచించారు.